www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 9 ఏప్రిల్ 2023 5 కాకినాడ

జిల్లా ఎస్‌పిగా సతీష్ కుమార్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా నూతన ఎస్‌పిగా సతీష్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు పనిచేసిన జిల్లా ఎస్‌పి ఎం.రవీంద్ర నాథ్‌బాబు ఎటువంటి బాధ్యతలు ఇవ్వకుండా హోల్డ్‌లో పెడుతూ ఉత్తర్వులు జారీ చేశారు. సతీష్ కుమార్ కొత్త జిల్లా సమయంలో మౌలిక సదుపాయాల కల్పనలో ముఖ్య పాత్ర పోషించారు. గత రెండేళ్లుగా అనేక మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నారు. ఆయన నర్సీపట్నం ఓఎస్‌డిగా పనిచేశారు. గతంలో విశాఖపట్నం జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్‌ఇబి)లో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేశారు.

ఎస్‌పి సతీష్‌కుమార్

ప్రశాంతంగా ఆంగ్ల పరీక్ష

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పదో తరగతి పరీక్షల్లో భాగంగా శనివారం నిర్వహించిన ఆంగ్ల పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా 136 కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష జరిగినట్లు డిఇఒ కెఎస్‌వియస్ అన్నపూర్ణ తెలిపారు. జిల్లాలో 27,588కి 27,433 మంది హాజరయ్యారు. 155 మంది గైర్హాజరవడంతో 99.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ 40, డీఈవో 7 కేంద్రాలను పరిశీలించారు. మాస్ కాపీయింగ్ జరిగితే ఉపేక్షించేది లేదని, అటువంటి ఉపాధ్యాయులపై వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని డిఇఒ హెచ్చరించారు. **సామర్లకోట రూరల్** మండల పరిధిలోని 9 పరీక్ష కేంద్రాల్లో శనివారం 10వ తరగతి ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించగా, 11 మంది విద్యార్థులు హాజరుకాలేకపోయినట్లు ఎంఇఒ వై శివరామ కృష్ణయ్య చెప్పారు. మొత్తం 1587 మందికి గాను 1576 మంది హాజరైనట్టు చెప్పారు. అలాగే సామర్లకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అయోధ్య రాంపురం మున్సిపల్ హైస్కూళ్లలో జరుగుతున్న పరీక్షల తీరును డిఇఒ కెఎస్‌వియస్ అన్నపూర్ణ పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. అలాగే మండలంలోని వికెరాయపురం జెడ్‌పి ఉన్నత పాఠశాలలలో, మరో కేంద్రంలో జరుగుతున్న పరీక్షల తీరును ఎంఇఒ పరిశీలించారు. **గండేపల్లి** మండలంలో 10వ తరగతి పరీక్షలు మూడవ రోజు పరీక్ష కేంద్రాల్లో 483 మంది విద్యార్థులకు గాను, 478 మంది హాజరు అయ్యారు. ఐదుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని, మండలంలోని అన్ని పరీక్ష కేంద్రాలలో మూడవ రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఎంఇఒ కెహెచ్ నాయక్ తెలిపారు.

జెవికె కిట్ల సక్రమ పంపిణీకి చర్యలు

- ఆర్‌జెడి నాగమణి

ప్రజాశక్తి - తాళ్లరేవు

రానున్న విద్యా సంవత్సరంలో జగనన్న విద్యా కానుక కిట్లు విద్యార్థులకు సమర్థవంతంగా పంపిణీ చేయాలని విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి తెలిపారు. తాళ్లరేవు హైస్కూల్లో జెవికె స్టాక్ పాయింట్‌ను ఆమె సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ఏటా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు సరఫరా లో వస్తున్న లోపాలను సరి చేయడానికి మండల స్థాయిలో రెండు టీమ్ లు ఏర్పాటు చేయాలన్నారు. బూట్లు తీసుకుని మండలంలో హెచ్‌ఎంలకు ఇవ్వడం, రెండవది కిట్లలో వచ్చే వస్తువుల క్వాలిటీని తనిఖీ చేయడానికి బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. దీనిలో ఎస్.ఎస్.ఏ. మండల ఇంజనీర్, ఏపిఎం సభ్యులుగా ఉండాలన్నారు. మండల స్టాక్ పాయింట్‌కు వచ్చే ప్రతీ వస్తువు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. దీనిపై మండల స్థాయి కమిటీకి ఎంఇఒ చైర్మన్‌గా, స్థానిక పాఠశాల హెచ్‌ఎం కన్వీనర్‌గా వ్యవహరిస్తూ ఆరుగురు సభ్యుల బృందం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ మేరకు నిర్వహించాల్సిన రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణ, విధివిధానాలపై సర్వశిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి చామంతి నాగేశ్వరరావుతో కలిసి ఆమె పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ మంగాయమ్మ, హెచ్.ఎం. ఆశాలత, మండల టీం, ఎంఆర్‌పిలు, సిఆర్‌పిలు, పిటీలు పాల్గొన్నారు. **కరప లో** శనివారం సాయంత్రం కరప ఉన్నత పాఠశాలలో జెవికె కిట్ల స్టాక్ పాయింట్‌ను ఆర్‌జెడి జి.నాగమణి పరిశీలించి జెవికె మండల కమిటీతో సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించి, కిట్లను సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిఎంఒ చామంతి నాగేశ్వరరావు, హెచ్‌ఎం లీలా మనోహర్, బివిపిస్ ప్రసాద్, ఎన్‌విబివి రానా ప్రతాప్, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లరేవు మండల జెవికె కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌జెడి నాగమణి

ఐడియల్ కళాశాల స్వర్ణోత్సవాల సభలో ముఖ్య అతిథులతో చిరంజీవిని కుమారి

ఘనంగా 'ఐడియల్' స్వర్ణోత్సవాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరంలో ఐడియల్ కళాశాల 50 ఏళ్ల స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాకినాడ - సామర్లకోట రోడ్డులో ఉన్న ఐడియల్ కళాశాలలో ఈ వేడుకలను నాటి పూర్వ విద్యార్థులు, స్థిరపడి వివిధ హోదాల్లో ఉన్న వారంతా హాజరై కళాశాలపై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉదయం క్రీడల పోటీలు నిర్వహించగా శనివారం సాయంత్రం నుండి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎం సీతారామమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో తాను పూర్వ విద్యార్థిని కావడం ఎంతో గర్వకారణమని నాటి విద్యా విలువలు ఎంతో విలువలతో కూడినవిగా ఉండేవన్నారు. ప్రస్తుత కాలంలో వాటి విలువలు తగ్గుతున్నాయని విజ్ఞానంతో కూడిన విద్యను అందించాలని సీతారామమూర్తి సూచించారు. సుమారు 50 ఏళ్ల క్రితం ఎంతో ఉన్నత ఆశయాలతో విజ్ఞానంతో కూడిన విద్యను అందించాలని లక్ష్యంతో నాడు డాక్టర్ పివిఎన్ రాజు, డాక్టర్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, డాక్టర్ పి చిరంజీవిని కుమారిలు ఈ సంస్థను నెలకొల్పారన్నారు. ఈ సంస్థలో చదువుకున్న వారం దరూ వివిధ హోదాలోనూ దేశ, విదేశాల్లోనూ స్థిరపడినట్లు చెప్పారు. పూర్వ విద్యార్థులందరూ కలిసి ఒకే చోట పాల్గొని తన అనుభవాలు పంచుకోవడం పట్ల జస్టిస్ సీతారామమూర్తి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హైకోర్టు జస్టిస్ బివికెఎన్ చక్రవర్తి, కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఐఎఎస్ అధికారి కె.కన్నబాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చిరంజీవిని కుమారి, త్రిమూర్తుల రాజు, ఎన్ఎస్ఎన్ రాజు, అయ్యగారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి తమ 50 ఏళ్ల అనుభవాల గత జ్ఞాపకాలను తలచుకున్నారు. వైభవంగా నిర్వహించిన ఈ స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయడంపై ఐడియల్ ఆహ్వాన కమిటీని పూర్వ విద్యార్థులందరూ అభినందించారు.

లీజు చెల్లించలేదని రహదారికి కంచె

- కాంట్రాక్టర్ తీరుపై రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి -కరప

గొర్రిపూడి- వేములవాడ రహదారిలోని కొంగోడు వద్ద చేపడుతున్న వంతెన నిర్మాణ రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నలుగురు రైతులు వద్ద భూమి తీసుకుని దానికి సంబంధించి ఐదు సంవత్సరాల నుంచి లీజు చెల్లించకపోవటంతో బాధిత రైతులు రహదారిపై కంచి వేసి రాకపోకలను అడ్డుకున్నారు. బాధిత రైతులు అధికారులు తెలిపిన వివరాల మేరకు . కరప మండలం కొంగోడు రైతులు పంట పొలాలు వేములవాడ కరప గొర్రిపూడి గ్రామాల్లో ఉన్నాయి ఈ పొలాలకు వెళ్లాలంటే ఆ గ్రామ రైతులు కూలీలు దాటాలి ఒక బల్లకట్టు సాయంతో ఈ కాలువ దాటి పొలం పనులు చేసుకునేవారు. రైతులు ఇబ్బందులు గుర్తించిన గత ఎంఎల్ఎ 2017లో రూ.5.19 కోట్లతో కొంగోడు నుంచి అవతలి గట్టుకు వేములవాడ గొరిపూడి ఏటుగట్టు రోడ్డుకు వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కాలువలోని నీటిని మళ్లించేందుకు ప్రజల రాకపోకలను వేములవాడ గొర్రెపూడి ఏటిగట్టు రోడ్డుకు చేర్చి ఉన్న మేడిశెట్టి రాధాకృష్ణ దంగేటి చంటి మరో ఇద్దరు రైతులకు చెందిన మూడు ఎకరాల 20 సెంట్లు భూమిని లీజుకు తీసుకున్నారు. ఈ భూమిలో రాక పోకలు అనువుగా అప్రోచ్ రోడ్డు, ఆటంకం లేకుండా నీరు ప్రవహించడానికి కాలువని ఏర్పాటుచేసు కోవడానికి లీజుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఒక్క సంవత్సరానికి మాత్రమే లీజు చెల్లించి ఇప్పటికీ ఇంకా మరో ఐదు సంవత్సరాలకు లీజు చెల్లించాల్సి ఉండగా కాంట్రాక్టర్ కాలయాపన చేస్తూ ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వంతెన నిర్మాణం పనులు నిలిచిపోయాయి. లీజు సొమ్ముల కోసం రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఆ కాంట్రాక్టర్ స్పందించటం లేదు. వేసిన అప్రోచ్ రోడ్డు సంవత్సరాలు కావడంతో డ్రెయిన్లలోని మట్టి పొలాల్లోకి కుంగిపోయి పంట పొలాలు నాశనం అవుతున్నాయని రైతు మణికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం జరిగినప్పుడు ఉన్న గ్రామస్తులు ఎవరు స్పందించడం లేదని స్పందనలో కూడా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తమ సమస్యకు పరిష్కారం రాకపోవడంతో రహదారిపై రాకపోకలను అడ్డుకునేందుకు కంచెలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కంచెలు ఏర్పాటు చేయడంతో అక్కడ వరకు వెళ్లిన ప్రయాణికులు నిరుత్సాహంతో కాజులూరు తాళ్లరేవు యానం తదితర ప్రాంతాలకు దారి లేక ఇబ్బందులు పడుతూ వెనుతిరుగుతున్నారు. ఈ సంఘటన తెలుసుకున్న తహశీల్దార్ పి.శ్రీనివాసరావు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని బాధిత రైతులతో మాట్లాడి ప్రజల ఇబ్బందులు రైతులకు తెలిపి ఒప్పించి రహదారిపై ఏర్పాటు చేసిన కంచెలను తొలగింపచేశారు. అనంతరం ఆ కాంట్రాక్టర్‌కు హెచ్చరిస్తూ నోటీసులు జారీ చేసినట్లు తహశీల్దార్ పి.శ్రీనివాసరావు తెలిపారు.

కంచె వేసిన రైతులతో చర్చిస్తున్న తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ రామకృష్ణ

అన్నవరంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి మల్లికార్జున రావు దంపతులకు స్వాగతం పలుకుతున్న ఇఒ ఆజాద్

సత్యదేవుని దర్శించుకున్న హైకోర్టు జడ్జి మల్లికార్జున రావు

ప్రజాశక్తి - అన్నవరం

రాష్ట్ర హైకోర్టు జడ్జి వి మల్లికార్జునరావు సతీష్ సమేతంగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామిని దర్శించుకున్నారు. శనివారం కొండపైకి విచ్చేసిన జడ్జి దంపతులకు దేవస్థానం ఇఒ చంద్రశేఖర్ ఆజాద్ ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు. అనంతరం జడ్జి మల్లికార్జునరావు దంపతులు సత్య దేవుని వ్రతం నిర్వహించుకుని స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి దంపతులకు వేద ఆశీస్సులు నిర్వహించారు. ఇఒ ఆజాద్, జడ్జి దంపతులకు స్వామివారి జ్ఞాపకను ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

సామర్లకోటలో రన్‌ఫర్ జీససె కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఉత్సాహంగా రన్ ఫర్ జీసస్

ప్రజాశక్తి - సామర్లకోట

మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిబిఎం హైస్కూల్ గ్రౌండ్స్‌లో రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, ప్రతిభ పాఠశాలల డైరెక్టర్ ఎస్‌వివి జి ప్రకాష్‌లు ప్రారంభించారు. స్థానిక సిపిఎం ఉన్నత పాఠశాల సెంటర్ నుండి ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రకాష్ టోపీలు, ఆరాధన టీవీ యాజమాన్యం టీ షర్టులను బహుకరించగా, అల్పా హారాన్ని నాలుగో వార్డు కౌన్సిలర్ అక్ష అక్షయ క్యాటరింగ్ యజమాని పెట్టా సత్యనారాయణ అందజేశారు. కార్యక్రమంలో మండల పాస్టర్ అసోసియేషన్ నాయకులు పి.ఆనందబాబు, కే కిషోర్ బాబు, బన్ను ప్రసాద్, జ్ఞానరాజు, అంతర్జాతీయ వర్తమానికులు డాక్టర్ ఈలి సత్య సువార్త రాజు తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ లంక పురుషోత్తమ దాస్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ నిర్వహించారు. కె మార్కు డాక్టర్ బండి జాన్ బాబు, డాక్టర్ పిజాన్, కెసొల్మన్ రాజు, డాక్టర్ జ్యోతి బాబు, జి సత్యా నందం, జోసెఫ్ కుమార్, దానియేలు లాజరస్, చందు స్టీఫెన్ కుమార్, తలారి విజయ్‌కుమార్, పల్లా చిన్ని, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

పెద్దాపురంలో రన్‌ఫర్ జీసస్

అంతర్ జిల్లా స్కేటింగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కోటనందూరు

తుని శ్రీ రాజా రాజాబాబు పార్కును ఎంపి నిధులు, తుని పురపాలక సంఘం 15వ ఆర్థిక సంఘం రూ.30 లక్షలతో పార్కును ఆధునికీకరించి స్కేటింగ్ రింగ్, వాకింగ్ ట్రాక్‌ను శనివారం రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, తుని పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ ఏలూరు సుధారాణి బాలు ప్రారంభించారు. అనంతరం అంతర్ జిల్లా స్కేటింగ్ రింగ్ క్రీడా పోటీలను మంత్రి రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాజా మాట్లాడుతూ గత 30 సంవత్సరాల కాలం నుండి శ్రీ రాజా రాజాబాబు పార్క్‌ను గత పాలకులు పట్టించుకోకపోవడంతో పట్టణ ప్రజలు వాకింగ్ చేయడానికి, వృద్ధులు, వికలాంగులు విశ్రాంతి తీసుకోవడానికి, పిల్లల ఆట లకు వీలు లేకుండా పోయింది. ఈ విషయాన్ని తుని పట్టణ ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో ఎంపీ వంగా గీతకు తెలిపి తుని పట్టణ మున్సిపాలిటీ నిధులతో సుమారు రూ.కోటి నిధులు సేకరించి తుని పట్టణంలో ఉన్న పది పార్కులను అభివృద్ధి చేయడానికి నిర్ణయించినట్టు తెలిపారు. దీనిలోను భాగంగా శ్రీ రాజా రాజాబాబు పార్కులో 30 లక్షలతో అభివృద్ధి పనులను చేసి స్కేటింగ్ రింగ్, వాకింగ్ ట్రాక్ ప్రారంభించినట్టు తెలిపారు. దశలవారీగా మిగిలిన పార్కులను అభివృద్ధి చేస్తామని మంత్రి దాడిశెట్టి రాజా తుని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తుని పట్టణ అధ్యక్షులు రేలంగి రమణ గౌడ్, వైస్ చైర్మన్ పామర్తి మహేష్, బోడపాటి శ్రీను, ఎంపిపిలు బొప్పన రాము, లగుడు శ్రీనివాస్, వైస్ ఎంపిపి చూడుశెట్టి సత్యనారాయణ, జడ్‌పిటిసి సభ్యులు పోతల సూర్యమణి, పోతల లక్ష్మణ్, తుని పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

తునిలో స్కేటింగ్ రింగ్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి రాజా

టిటిడిసి కుట్టు శిక్షణ కేంద్రం పరిశీలిస్తున్న డిఇఒ అన్నపూర్ణ, ఎంఇఒ శివరామకృష్ణయ్య

టిటిడిసి కుట్టు శిక్షణ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి -సామర్లకోట

జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రయివేట్ కాన్వెంట్ విద్యార్థిని విద్యార్థులకు తక్కువ ధరకు స్కూల్ యూనిఫారం కుట్టించాలన్న విషయమై సామర్లకోట టిటిడిసి పుట్టు శిక్షణ కేంద్రాన్ని శనివారం డిఇఒ కె. ఎన్‌విఎస్ అన్నపూర్ణ ఆకస్మికంగా పరిశీలించారు. ఎంఇఒ వై.శివరామ కృష్ణయ్య అన్నపూర్ణకు టీటీడీసీలో అమలులో ఉన్న కుట్టు శిక్షణ కేంద్రం పని తీరును వివరించారు. ఒకవైపు విద్యార్థుల తల్లిదండ్రులకు కుట్టు చార్జీలు భారం తగ్గడంతో పాటు మరోవైపు టిటిడిసిలో ప్రభుత్వ కుట్టు శిక్షణకు ఉపాధి కల్పించినట్లు ఉంటుందని భావిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై సామర్లకోట ఎంఇఒ వై శివరామకష్ణయ్య మాట్లాడుతూ సోమవారం మండల పరిధిలోని ప్రయివేట్ విద్యాసంస్థల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి టిటిడిసిలో తక్కువ ధరకు యూనిఫారాలు కుట్టించుకునేలా ఆదేశాలు ఇవ్వనున్నట్లు చెప్పారు.

సంక్షేమ పథకాలతో పేదలకు అండ

కాజులూరులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని కాజులూరు, మంజేరు, శీలలంక, కుయ్యేరు కోలంక తదితర గ్రామాలలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని శనివారం వైసిపి నాయకులు దండంగి సరోజినీ చిన్నారావు గుంటూరి అప్పారావు నెల్లి బ్రమ్మాజీ పిల్లి కృష్ణమూర్తి పంపన పద్మవతి శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందించిన ప్రతి పథకాన్ని వివరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దంగేరు యం.పి.టి సి కొప్పిశెట్టి లక్ష్మణ్ సలాది నానాజీ యాళ్ల సత్తిబాబు తోగరు చంద్రశేఖర్ సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లు పాల్గొన్నారు. **తాళ్లరేవు మండలం** సుంకరపాలెం పంచాయతీ అంబేద్కర్ నగర్‌లో మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు, సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు శనివారం జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు గుత్తుల శ్రీను, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ చింతాకుల రాంబాబు, పార్టీ నాయకుడు కాశి లక్ష్మణ స్వామి, స్కూల్ చైర్మన్ పలివెల రాము, గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు, సచివాలయ కన్వీనర్లు గురజాపు లోవరాజు, పలివెల ఆంజనేయులు, కావూరి ఉదయ్, కె.చిన్న, గంగుల బాబ్జి, కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణ పరిధిలోని అన్ని వార్డులలో, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వైయస్సార్సీపి ఆధ్వర్యంలో శనివారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు,వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, కౌన్సిలర్లు కట్టా రాజబాబు, విడ దాసరి రాజా, ముప్పన శ్యామలాంబ, యండమూరి విజయలక్ష్మి, ఆకుల కృష్ణ బాపూజీ, కంటే వీర రాఘవరావు, వినుకొండ వీర విష్ణు చక్రం,పడాల వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో పథకాల పుస్తకాన్ని అందజేస్తున్న నెక్కంటి సాయిప్రసాద్

సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలో మరో 14 గ్రామాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఇప్పటివరకు రెండు వేరు వేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 14 గ్రామాలను సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు పరిపాలనా సౌలభ్యంలో భాగంగా జిల్లాలోని ఇంద్రపాలెం, తిమ్మాపురం పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఇప్పటివరకు ఉన్న 14 గ్రామాలను సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలోకి విలీనం చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయగా, తదనుగుణంగా రాష్ట్ర డి.జి.పి కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాలు వచ్చినట్టు ఎస్‌పి రవీంద్రనాథ్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కాకినాడ పోలీస్ సబ్ డివిజన్ ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నాలుగు గ్రామాలు మాధవపట్నం, వీ.కే. రాయపురం, బోయినపూడి, మామిళ్లదొడ్డి, తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 10 గ్రామాలు అచ్చంపేట, గొంచాల, పనస పాడు, నవర, పవర, ఉండూరు, పి.వేమ వరం, కొప్పవరం, వల్లూరు, బ్రహ్మానందపురం మొత్తం 14 గ్రామాలను పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్లోని సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలోనికి తీసుకు రావడం జరిగింది. ఈ ఉత్తర్వులను కాకినాడ, పెద్దాపురం డి.ఎస్.పి. కార్యాల యాలకు, సంబంధిత సి.ఐ.లు, పోలీస్ స్టేషన్‌లకు పంపారు.ఈ ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. ఒకే మండలానికి చెందిన 18 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు ఒకే పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తాయి.

కార్టూ'నిజం'

అంబేద్కర్ జయంతి రోజు మద్యం షాపులు మూసివేయాలి

ప్రజాశక్తి - పిఠాపురం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాపులు మూసివేయాలని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ, జన విజ్ఞాన వేదిక, దళిత సంఘాల, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎన్.సూర్యనారాయణ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో వివిధ సంఘాల, దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం గాంధీ జయంతికి మద్యం షాపులకు సెలవు దినంగా ప్రకటిస్తోందని అలాగే ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి నాడు కూడా సెలవుదినంగా ప్రకటించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నెల పదో తేదీన ఈ అంశంపై రెవెన్యూ, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని తీర్మానించారు. దశల వారీగా ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేస్తామని వచ్చే సంవత్సరం అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం మద్యం దుకాణాలు సెలవు ప్రకటించకపోతే దుకాణాల వద్ద ఆందోళన కార్యక్రమానికి పిలుపునిస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో మద్యాన్ని నిషేధిస్తానన్న హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జన విజ్ఞాన వేదిక నాయకులు కె.అప్పారావు, వి.సత్యనారాయణ రెడ్డి, ఏలేటి నాని బాబు, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు, ఆంధ్రప్రదేశ్ మాల మహా గర్జన రాష్ట్ర అధ్యక్షులు దానం లాజర్ బాబు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కె.సింహాచలం, న్యాయవాదులు కొంగు నూకరాజు, జి.ఎస్. భాస్కరాచార్యులు, వి.వెంకటేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు రాజ్‌కుమార్, కె.రాజు, వి.సూర్య నారాయణ, గుర్రాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

పట్టాలు పొందిన ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ విద్యార్థులు

'ఆదిత్య'లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య ప్రాంగణంలో గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా కాకినాడ ఐ.ఐ.ఎఫ్.టి. హెడ్. వి.రవీంద్ర సారథి హాజరయ్యారు. కళాశాలలో 2018-2022 విద్యాసంవత్సరంలో బి బి ఎ, ఎం.బిఎ, ఐ.ఎం.బి.ఏ,పి.జి.డి.ఎం విభాగాలలో చదువు పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. సంజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్. ఏ. విజయ భార్గవి, మేనేజ్మెంట్ విభా గాధిపతి ఎం.గోవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మండల సచివాలయ కన్వీనర్‌గా శ్రీకాంత్

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైసిపి తాళ్లరేవు మండల సచివాలయాల కన్వీనర్‌గా దున్న సత్య శ్రీకాంత్ నియమితులయ్యారు. ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్ కుమార్ మండల సచివాలయ కన్వీనర్‌గా తనకు అవకాశం ఇచ్చినందుకు శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పి.మల్లవరం పంచాయతీ పత్తిగొందిలో శనివారం ఆయన స్వగృహం వద్ద శ్రీకాంత్ విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని తాళ్ళరేవు మండలంలో 24 సచివాల యాల్లో ఇప్పటికే ప్రారంభించామని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈనెల 20వ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

దున్న సత్యశ్రీకాంత్

సంబరాలు కాదు.. సేవలు కావాలి..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

సంబరాలు కాదండి... సేవలు కావాలండి అంటూ ఉమ్మడి జిల్లాలల ప్రజలు అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన పేరుతో మూడు జిల్లాలుగా విభజించిన విషయం విదితమే. తాజాగ ఏడాది పూర్తికావటంతో మూడు జిల్లాల్లోనూ అధికారులు వేడుకలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొలి ఏడాదిలో సాధించిన ప్రగతి ఏమిటనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కాకినాడ మినహా, తూర్పు, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో కార్యాలయాల్లో వసతుల లేమి, సౌకర్యాలు లేక అధికార సిబ్బందితో పాటు ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. అమలాపురంలో కొన్ని, ముమ్మిడి వరంలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో కలెక్టరు కార్యాలయానికి రవాణా సౌకర్యాలు లేక అర్జీ దారులకు అవస్థలు తప్పడంలేదు. సిబ్బంది కొరత, పర్మినెంట్ సిబ్బంది లేకపోవటంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో పలు శాఖాధిపతులు నెట్టుకొస్తున్నారు. మరో వైపు సచివాయాల్లో సేవలు నేతి బీర చందంగా మారాయి. ప్రతి వారం నిర్వహించే స్పందన కార్యక్రమాలల్లో అర్జీదారుల సంఖ్య నానాటికి పెరగటం ప్రస్తుత దుస్థితిని అద్దం పడు తోంది. ఇప్పటికైనా సేవలు మరింత చేరువ చేయాలని ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలుకు కసరత్తులు మొదలు

జిల్లాలో రబీ పంట తుది దశకు వచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యధిక మండలాల్లో కోతలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం అవుతోంది. ఉమ్మడి జిల్లాల్లో 12 లక్షల టన్నుల నుంచి 15 లక్షల టన్నులు కొనుగోలు చేయనున్నట్లు

గోదారి గలగలలు

అధికారులు వేర్వేరుగా ప్రకటించారు. ఏప్రిల్ ఒకటి నుంచి కొనుగోల్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో గత అనుభవాలను రైతులు గుర్తు చేసుకుంటున్నారు. గత ఏడాది గన్ని బ్యాగ్ల కొరత, సాంకేతిక సమస్యలతో ఇబ్బందులు తలెత్తాయి. దీంతో లక్ష్యాన్ని చేరుకోవటానికి ఇబ్బం దులు తప్పలేదు. ఈ సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు అధికారులు చర్యలు ఎటువంటి చర్యలు చేపట్టారో ఆచరణలో తేలనుంది. మరో వైపు రైతుల ఎక్కువగా వరిలో బోండాలు సాగు చేశారు. అయితే ప్రభుత్వం సన్నాలు మాత్రమే కొనుగోలు చేస్తానని చెబుతోంది. ప్రభుత్వం పునరా లోచించకపోతే అధిక సంఖ్యలో రైతులు నష్టపోయే పరిస్థి తులు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి వివరించి బోండాలు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఏమేరకు చొరవ చూపనుందో వేచి చూడాల్సి ఉంది.

ప్రజా ప్రతినిధులకు గడప గండం

ప్రజాప్రతినిధులకు గడప గండం మొదలైంది. జగనన్నకు చెబుదాం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఈ వారం ఆరంభంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో సానుకూల పరిణామాలు రావటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రతి రెండు లేక మూడు నెలలకోసారి సమీక్షా సమావేశాలు నిర్వహించటం గడప గడపకు కార్యక్రమంలో వెనుకబడ్డారంటూ సమీక్షించటంతో ఎంఎల్ఏలు సైతం చిగురుటాకుల్లా వణికిపోయారు. ప్రభుత్వం ప్రైవేట్ నిఘా సంస్థల ద్వారా సమాచారం సేకరించి ర్యాంకింగ్లు ఇవ్వటం, రాబోయే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వలేమని చెప్పటం వంటి పరిణామాలు కంటిమీద కునుకు లేకుండా చేశాయి. అయితే తాజా సమావేశంలో ఎవ్వరినీ వదులుకోను అని ముఖ్యమంత్రి చెప్పటం కొంత ఊరట నిచ్చింది. ఈ మార్పునకు ఎంఎల్సి ఫలితాలు తలకిందులవటమే కారణమనే గుస గుసలు విన్పిస్తున్నాయి. తాజాగా జగనన్నకు చెబుదాం పేరుతో చేపట్టిన కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన నాయకులకు చెమటలు పట్టిస్తున్నాయి. మా సమస్యలు వినండి అంటూ మొరపెట్టు కోవటంతో గడిచిన నాలుగేళ్లలో సాధించింది ఏమిటనే ప్రశ్న అధికార పార్టీలోనూ తలెత్తుతోంది. ఇప్పటికైనా పాలకులు తమ పరిపాలను సమీక్షించుకుని ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

చర్చనీయాంశంగా అధికారుల బదిలీలు

జిల్లాలో ఉన్నతాధికారుల బదిలీల ప్రచారం ఉద్యోగ వర్గాల్లో గత వారం రోజులుగా ఉత్కంఠ నెలకొంది. వారాంతంలో ప్రభుత్వం దీనికి తెరదించుతూ జీవోను విడుదల చేసింది. ఒక రోజు వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఐఎస్లను, ఐపిఎస్లను ప్రభుత్వం బదిలీలు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో మూడు జిల్లాలకు ఎస్పిలు రానున్నారు. తూర్పుగోదావరి జిల్లాకు ఇప్పటి వరకూ ఇన్చార్జిగా ఉన్న ఎస్పి పూర్తి బాధ్యతలు తీసుకోనున్నారు. మరో ఏడాదిలో ఎన్నికలు ఉంటాయనే ఈ పరిస్థితుల్లో తాజా బదిలీలు మరింత చర్చనీయాంశం అయ్యాయి. ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న క్రైం రేటును కొత్త ఎస్పిలు ఏ మేరకు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

నేరాలు ఘోరాలు

క్షతగాత్రులను తరలిస్తున్న అంబులెన్స్ సిబ్బంది

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

ఐదుగురు యువకులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామ శివారులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వైజాగ్ నుండి రాజమండ్రి వైపు వెళుతున్న కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకు వెళ్లి కొబ్బరి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదురుగు యువకులకు తీవ్ర గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల పోలీసుల వివరాల మేరకు, కాకినాడ చెందిన ఎల్ ఇన్సిస్, కౌశిక్, ప్రవీణ్, భరత్, సూర్యలు, కలిసి విశాఖపట్నం వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో తన స్నేహితుడు సూర్యని దింపి వెళ్లేందుకు వస్తుండగా గండేపల్లి గ్రామ దాటిన వెంటనే పెట్రోల్ బంకు సమీపంలో ముందుగా వెళ్లే వాహనం ఒకసారిగా అడ్డం రావడంతో దానిని తప్పించబోయి అదుపుతప్పి పొలాల్లో దూసుకెళ్లిందని డ్రైవింగ్ చేస్తున్న బన్ని తెలిపారు. వీరిని వెంటనే 108 ఎన్హెచ్ 108లో రాజామహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కారులో బెలూన్స్ ఓపెన్ అవడం వల్ల ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు. తల్లిదండ్రులు కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఆస్పత్రికి బయలుదేరారని తెలిపారు.

ఇంట్లోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ గోపాలపురం వద్ద ఒక ట్రాక్టర్ అదుపుతప్పి ట్రక్కుతో సహ రోడ్డు చెంతనే ఉన్న ఇంటిలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో ఇంట్లో మనుషులు ఉన్నప్పటికీ త్రుటిలో ప్రాణాపాయం తప్పింది.

రైల్వే స్టేషన్ ఆవరణలో ఉరివేసుకుని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణంలో రైల్వే స్టేషన్ ఆవరణలో ఓ వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందాడని తుని పట్టణ ఎస్ఐ మురళీమోహన్ తెలిపారు. శనివారం సాయంత్రం స్టేషన్ ముఖద్వారం పక్కన ఇనప రాడ్లకు ఉరి వేసుకుని ఉన్నట్టుగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి ఎస్ఐ మురళీమోహన్ తన సిబ్బందితో వచ్చి పరిశీలించారు. మృతుని జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా అస్సాం రాష్ట్రానికి చెందిన సంజయ్ బర్మన్ గుర్తించారు. స్థానిక విలేకరు సమక్షంలో మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తుని సి ఐ ఎం. నాగ దుర్గారావు తెలిపారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-గోపాలపురం

వేర్వేరు కారణాలతో పురుగు మందు తాగిన ఇద్దరు వ్యక్తులు, మందు బిళ్లలు తిని ఒక వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వీరికి గోపాలపురం సిహెచ్సిలో శనివారం వైద్యసేవలు అందిస్తున్నట్లు డాక్టర్ చైతన్య తెలిపారు. వారి బంధువుల తెలిపిన వివరాలు ఇవి.. గోపాలపురం మండలం తొక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుర్రం సత్తిబాబు భార్య, వారి తరఫు వారి వేధింపుల కారణంగా మనస్తాపానికి గురై పురుగు మందు తాగినట్లు తెలిపారు. గోపాలపురానికి చెందిన డి. దుర్గాప్రసాద్ వివాహం కాలేదని పురుగుమందు తాగాడు. దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం గ్రామానికి చెందిన ఒక వివాహితురాలు ఆమె తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురై షుగర్ కు సంబంధించిన సుమారు 60 బిళ్లలు మింగినట్లు తెలిపారు. వీరు ముగ్గురు ను గోపాలపురం సిహెచ్సి కి తీసుకువచ్చారు. పేషంట్ల ఆరోగ్య పరిస్థితి బట్టి మెరుగైన వైద్యం కొరకు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తామనిడాక్టర్ చైతన్య తెలిపారు. తెలిపారు. ఈ క్రమంలో రెండు పోలీసు స్టేషన్ కేసులు రాగా అందులో ఒక కేసు చెందిన వ్యక్తి మతి చెందినట్లు తెలిపారు.

మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-మండపేట

మహిళ అదృశ్యంపై పట్టణ పోలీస్ స్టేషన్లో శుక్రవారం రాత్రి కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. ఏడిద గ్రామానికి చెందిన చింతల దివ్యకి అదే గ్రామానికి చెందిన వెంకట అతనిని ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే వివాహం అయినప్పటినుంచి వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈనెల 1న తల్లితో దివ్య వాళ్ల అమ్మమ్మ ఇంటికి వెళ్లింది. మర్నాడు ఉదయం దివ్య అమ్మమ్మతో కలిసి తల్లి వద్దకు మండపేట ఆటోలో కలువపువ్వు సెంటర్కు వచ్చింది. ఆటో దిగి డబ్బులు ఇస్తున్న సమయంలో దివ్య బస్టాండ్ వైపు నడుచుకుంటూ తన భర్త వద్దకు వెళుతున్నానని చెప్పి తిరిగి రాలేదు. బంధువులు, తెలిసినవారు, చుట్టుపక్కల వెతికిన ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఆమె తల్లి ఈశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్నగర్లో చోరీ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం విద్యుత్ నగర్లో సత్తి రామచంద్ర మూర్తి ఇంటిలో క్రింద పోర్షన్ లో అద్దెకు ఉంటున్న కుడిపూడి బాలకృష్ణ శుక్రవారం స్వగ్రామం పాలగుమ్మి కి భార్య పిల్లలతో కలిసి ఇంటికి తాళం వేసి వెళ్లారు. శనివారం ఉదయానికి పై ఫ్లోర్ లో ఉంటున్న ఇంటి యజమాని సత్తి రామచంద్ర మూర్తి క్రిందికి వచ్చినప్పుడు అద్దెకు ఉంటున్న బాలకృష్ణ ఇంటి తలుపులు తెరిచి ఉండడం గమనించారు. వెంటనే ఆయన సమాచారం అందించారు. బాలకృష్ణ వచ్చి అతని ఇంటి తలుపులు తెరిచి బీరువాలో సామగ్రి చెల్లా చెదురుగా పడి ఉండడం గమనించి చోరీ జరిగిందని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. డిఎస్పి మాధవ రెడ్డి ఆదేశాలతో అమలాపురం పట్టణ సిఐ దుర్గా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ కెవివి.సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

యానాం వార్తలు

ఎంఎల్ఏ అశోక్ ను సత్కరిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

ఎంఎల్ఏ అశోక్కు మున్సిపల్ ఉద్యోగుల సత్కారం

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలో మునిసిపాలిటీ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు బకాయి జీతాలు విడుదలకు కృషి చేసిన ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కు మున్సిపాలిటీ సిబ్బంది శనివారం తన పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ నేపథ్యంలో ఎంఎల్ఏ అశోక్ మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో మున్సిపాలిటీకి సంబంధించి 12 నెలల బకాయి జీతాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా 8 నెలల జీతాలు తక్షణమే విడుదల చేయించారు. మిగిలిన బకాయి జీతాలు కూడా త్వరలోనే అందేలా చేస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పొన్నాల మూర్తి, బొడ్డు రమణ, దవులూరి సర్వేశ్వరరావు, తోట వీరభద్రరావు, చెక్కల సత్యనారాయణ, లంక సుబ్బారావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లాడి సత్తిబాబును సన్మానిస్తున్న బిసి సేన సంఘం నాయకులు

బిసి సేన ప్రధాన కార్యదర్శిగా మల్లాడి సత్తిబాబు

ఆంధ్ర ప్రదేశ్ బీసీ సేన సంఘం ప్రధాన కార్యదర్శిగా యానాం ప్రాంతానికి చెందిన మల్లాడి సత్యనారాయణ (సత్తిబాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం తిరుమల తిరుపతిలో జరిగిన సమావేశంలో బీసీ సేన నాయకులు మాట్లాడుతూ యానాం ప్రాంతానికి చెందిన మల్లాడి సత్తిబాబు బీసీ కులాలు,సంఘాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఆ సంఘ ప్రధాన కార్యదర్శిగా సత్తిబాబుని నియమిస్తున్నట్లు ప్రకటించారు.మల్లాడి సత్తిబాబును యానాం నియోజకవర్గ ఎస్సీ,బీసీ కులాల ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

డంపింగ్ యార్డ్ పొగతో ఇబ్బందులు

యానాం పట్టణ పరిధిలో స్థానిక 216 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కనకాల పేట డంపింగ్ యార్డ్ నుండి దట్టమైన పొగలు రావడంతో చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు సేకరించిన చెత్తను వాహనాలతో అక్కడికి తరలించి కాల్చి వేయడంతో దట్టమైన పొగ వల్ల వాహన దారులు, గ్రామస్తులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, డంపింగ్ యార్డ్ వేరే చోటకి మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న పొగ

ఆదిత్య ఫార్మసీ వైద్య శిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఫార్మసి కళాశాలకు చెందిన 6 వ సంవత్సరం ఫార్మా. డి. విద్యార్థుల ఆధ్వర్యంలో రాజానగరం సచివాలయం-1 వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రాజానగరం జి.ఎస్.ఎల్. ఆసుపత్రి డాక్టర్ అన్నపూర్ణ యల్లా, డాక్టర్ సోమనాధ్ దాస్, గాంధీ ఆసుపత్రి డాక్టర్ కృష్ణ సందీప్లు వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సల హాలను అందించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, గైనిక్ సమస్యలు, పరిశుభ్రతపై అవగాహన కల్పించి తగిన మందులు, శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. శిబిరంలో 166 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవిశంకర్, కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

శృంగార వల్లభ స్వామికి రూ.4 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలోని శంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ 3,42,710, అన్నదానం విరాళాల ద్వారా రూ 55,857, కేశ ఖండన ద్వారా రూ 8,350 ఆదాయం లభించిందని ఆలయ కార్యనిర్వహణాధికారి పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహిం చామన్నారు. ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని యాత్రికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశామన్నారు. ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు కుంచే బుచ్చిరాజు,కర్రి జగదీష్, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహన్రావు, సత్య నారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీకుమార్, గ్రామస్తులు యాత్రికులకు వివిధ రకాల సేవలందించారన్నారు.

భాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న బొడ్డు వెంకటరమణ చౌదరి

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - సామర్లకోట

పెదపూడి గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో ఇటీవల జరిగిన పేలుళ్ల సంఘటనలో మతిచెందిన పల్లపాటి శేషారావు, డోకుబుర్ర రాజు కుటుంబాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, తేదేపా నాయకులు గుణ్ణం చంద్రమౌళి శనివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ప్రభుత్వ సాయం మంజూరుకు కషి చేస్తామని, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్యా అవకాశాలు పిల్లలకు కల్పిస్తామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి, గుణ్ణం చంద్రమౌళిలు వేరువేరుగా కుటుంబాలకు రూ. పదివేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అందుగుల జార్జి చక్రవర్తి, తాతపూడి కష్ణబాబు, పోలిపల్లి బాబీ, మెండెం సత్రయ్య, అడబాల చిట్టిబాబు, కాళ్ళ రవీంద్ర, గోల్తీ సత్యనారాయణ, ఎంఆర్పిఎస్ నాయకులు కాపవరపు కుమార్, గోలి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

10న కాకినాడ ఐటిఐలో అప్రెంటిస్ మేళా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పలు కంపెనీల్లో ఉన్న అప్రెం టీస్ ఖాళీల భర్తీ కోసం ఈనెల 10న కాకినాడ ప్రభుత్వ ఐటిఐలో అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఎంవిజి వర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో పలు పరి శ్రమలు, కంపెనీల్లో ఉన్న అప్రెంటీస్ ఖాళీలను ప్రైమ్ మినిస్టర్ నేషనల్ అప్రెంటీస్ మేళా-ఏప్రిల్ 2023 ద్వారా ప్రభుత్వం భర్తీ నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐల్లో ఉత్తీర్ణత సాధించి ఎన్టిటిసి సర్టిఫికెట్ కలిగిన విద్యార్థులు హాజరుకావాలని కోరారు. జిల్లాలో ప్రముఖ పరిశ్రమలకు అవసరమైన ట్రేడుల్లో అప్రెంటి స్ ట్రైనీల్లను ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేసుకుంటారన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో 10వ తేదీ ఉదయం 9 గంటలకు కాకినాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ వర్మ కోరారు.

పలువురికి దాట్ల పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు పంచాయతీలో ఇటీవల చోడే రామలింగయ్య చౌదరి మరణించడంతో కుమారుడు శ్రీనివాసును, గాడిమొగలో లంకే వీర్రాజు మృతిచెందడంతో ఆయన కుమారుడు వీరబాబును, నీలపల్లి చెక్కావారి పేటలో బురదకవి వెంకటేశ్వరరావు భార్య, కుమారుడు రమేష్లను మాజీ ఎంఎల్ఏ దాట్ల సుబ్బరాజు శనివారం పరామర్శించారు. నేరెళ్ళంకలో వస్కా వెంకాయమ్మ కుమారుడు రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట ధూళిపూడి వెంకటరమణ, మందాల గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, పొన్న మండ రామలక్ష్మి, దంగేటి సూరిబాబు, వీరన్న, తదితరులు ఉన్నారు.

రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ప్రజాశక్తి-మండపేట

వాహనదారులు రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పట్టణ ఎస్ఐ అశోక్ అన్నారు. శనివారం స్థానిక కలువపువ్వు సెంటర్లో ఆయన తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఆలోచనతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని చెప్పారు. ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులు లేని, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడుపుతుండం తదితర 11 మంది వాహనదారులకు రూ.2,885 జరిమానా తెలిపారు.

వాహనదారునికి జరిమానా విధిస్తున్న ఎస్ఐ అశోక్

అంబేద్కర్ కల్యాణ మండప నిర్మాణానికి భూమిపూజ

శంకుస్థాపన చేస్తున్న ఎంపి గీత, ఎంఎల్ఏ కన్నబాబు

ప్రజాశక్తి -కరప

కరప గ్రామంలో అంబేద్కర్ కల్యాణ మండపం నిర్మాణానికి శని వారం ఎంపి వంగా గీత, రూరల్ ఎంఎల్ఏ కురసాల కన్నబాబు భూమి పూజ చేశారు. కల్యాణమండపం నిర్మాణానికి కృషి చేసిన ఎంఎల్ఏ కన్నబాబుకు, సర్పంచ్ ఆశాజ్యోతి లోహిదాస్, పంచాయతీ సభ్యులకు కరప మండల అంబేద్కర్ యువజన సేవా సంఘం తరుపున గిడ్ల వీరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోని జడ్పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు, కురసాల సత్యనారాయణ, చింత ఈశ్వర రావు, వేలంగి సర్పంచ్ సవిలే నీలిమ రాజేష్, రాష్ట్ర నెడ్కాప్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మి వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

O.S. No. 26/2021

Between:
ADDANKI SATHISH VARMA AND OTHERS ...Plaintiff
and
THE MUNICIPAL CORPORATION, KAKINADA REP. BY ITS COMMISSIONER AND OTHERS ...Defendants

To,
D_5 : **Vakada Veera Venkata Satyanarayana Murthy,** S/o. V. Somaraju, Hindu, Aged 60 Years, Civil Contractor, R/o. Kondayyapalem, Kakinada, Kakinada JCJC.
D_7 : **Kandikonda Govindarajulu,** S/o. K. Satyanarayana, Hindu, Aged 50 Years, Private Employee, R/o. D.No. 1-21-23, Near Old Railway Gate, Kondayyapalem, Kakinada, Kakinada JCJC.
D_9 : **Karri Anantha,** D/o. Sriranga, Hindu, Aged 50 Years, Social Worker, R/o. D.No. 65-17-31, Kanaka Mahalakshmi Street, Kondayyapalem, Kakinada Kakinada JCJC.

సదరు పై నెంబరు గ్రంధమున యిందలి 5, 7 మరియు 9 ప్రతివాదులకు ఎన్నిమార్లు దావా సమన్లు జారీ చేసియున్నప్పటికీనీ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనగా కాలయాపన చేయుచున్నారు. కావున **ది.18-04-2023 నం॥రం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మహారాజశ్రీ పై కోర్టువారు ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరు కావల్సిందిగా కోరడమైనది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

M.R. SHARIEF
P. SATISH KUMAR, Advocates
D.No. 12-2-25, Dantuvari Street
KAKINADA. Cell: 99486 66679

వరుపుల రాజా చిత్రం పటం వద్ద టిడిపి నాయకుల నివాళి

వరుపుల రాజా కుటుంబానికి సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

డిసిసిబి మాజీ చైర్మన్, కీశే. వరుపుల రాజా కుటుంబానికి టిడిపి అధిష్టానం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వాత్సవాయి సూర్యనారాయణ రాజు (మీసాల రాజు) బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. ఈ మేరకు శనివారం ప్రతిపాడు లోని రాజా నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజా సతీమణి సత్య ప్రభను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టానం రాజ కుటుంబంపై గల నమ్మకంతో సత్య ప్రభను ఇన్చార్జిగా నియమించింది అన్నారు. రానున్న ఎన్నికల్లో సత్యప్రభ విజయానికి కార్యకర్తలు స్థానిక నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జ్యోతులు పెద్దబాబు, మూది నారాయణస్వామి, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

గొలుసు దొంగల అరెస్టు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయతీలో ఇటీవల జరిగిన గొలుసు దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసినట్లు కోరంగి ఎస్ఐ పి శ్రీనివాస్ కుమార్ తెలిపారు. తాళ్లరేవు పెద్ద వెంకన్న బాబు గుడి వద్ద ఇద్దరు వ్యక్తులు అటుగా వెళ్తున్న ఒక వృద్ధురాలి మెడలోని బంగారం గొలుసును తెంపుకుని పారిపోతుండుంగా చుట్టుపక్కల వారి సహాయంతో పట్టుకున్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దార్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు జార్జి పేట గ్రామానికి చెందిన దాసరి నాగరాజు, యానాంకు చెందిన జగతాని సురేష్ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

శేషారావుకు పరామర్శ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రానికి చెందిన చీమల శేషారావును కొత్తపేట నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ శనివారం కలిసి పరామర్శించారు. ఇటీవల శేషారావు కాలుకి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-మండపేట

స్థానిక అపోస్థలిక్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ చైర్మన్ అంగర ప్రసాద్ పాల్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకుని 1వ తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు స్కూల్ చైర్మన్ ప్రసాద్ పాల్ పరిమళసుధ దంపతులు, స్కూల్ డైరెక్టర్ లు బాదం సూర్య ప్రకాష్, ప్రభుతేజలు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల ఉన్నత చదువుకు ఉపయోగ పడతాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ డి.గోవిందు, డేవిడ్ పాల్, పాస్టర్ విజయ్ కుమార్, పాస్టర్ జోషప్, ఉపాధ్యాయులు కిషోర్, కిరణ్ కుమార్, వినయ్ బాబు, ప్రసన్న, సుప్రియ, పుష్ప రాణి, హారిక, జెసికా, రోజా, శ్రీష్మ, ముంతాజ్, సంధ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నారికి సర్టిఫికెట్ అందజేస్తున్న డైరెక్టర్ ప్రసాద్ పాల్

బ్రాహ్మణ సేవా సంఘ కమిటీ ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎంపిక శని వారం స్థానిక రామా రావు పేట లోని బ్రాహ్మణ కల్యాణ మండపంలో ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షులుగా జమ్మి కృష్ణారావు, అధ్యక్షులుగా చర్ల రామారావు, కార్యదర్శిగా రావులపర్తి విజయ్, ఉపాధ్యక్షులుగా నిడసన మెట్ల తిమ్మాజీ, అయినాపురపు సూర్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా మిరియాల తిరుమలరావు,సింగరాజు పద్మనాభం,కోశాధికారిగా ధూళిపాల పాల శంకరం లు ఎంపికయ్యారు. గౌరవ సలహాదారులుగా అళక్కి కృష్ణ, కొత్తపల్లి నరసింహం, అనివెళ్ళ శాస్త్రి, పానంగిపల్లి చలపతిరావులతోపాటు మరో 14 మంది కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో కళ్యాణ మండపం మేనేజర్ మండా అప్పారావు పాల్గొన్నారు.

రామారావు

ఎంపిటిసి సభ్యునికి మాతృవియోగం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వాకతిప్ప గ్రామ ఎంపిటిసి సభ్యుడు కుంచె ప్రసన్న కుమార్ తల్లి కుంచె కాంతమ్మ శనివారం మృతి చెందారు. ప్రసన్నకుమార్, ఆయన కుటుంబ సభ్యులను జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి, మాదే ప్రసాదరావు, మత్తాల మధుసూదనరావు, మాజీ సర్పంచ్ సాకా శ్రీనివాసరావు తదితరులు పరామర్శించారు.

నూకాంబిక సన్నిధిలో నటుడు రైజింగ్ రాజు

ప్రజాశక్తి - ఆలమూరు

జబర్దస్త్ కామెడీ యాక్టర్ రైజింగ్ రాజు చింతలూరు నూకాంబిక అమ్మవారిని శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఇఒ వీర్రాజు చౌదరి, ధర్మకర్తల మండలి చైర్మన్ సూరిబాబులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రంగంలోనైనా కష్టపడితే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చు అన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 825/2019; A.S. 25/2017

Between:
VYTLA TARAK ...Petitioner / Appellant
and
SIRIGINEEDI VEERANNA NAIDU & OTHERS ...Respondent / Respondents

To,
R_4 : **Magapu Sujatha,** W/o. (Late) Babji, Age 49 Yrs., R/o. B. Kothuru, Pithapuram.
R_5 : **Magapu Jyothi,** D/o. (Late) Babji, Age 30 Yrs., R/o. B. Kothuru, Pithapuram.
R_6 : **Magapu Varalakshmi,** D/o. (Late) Babji, Age 26 Yrs., R/o. B. Kothuru, Pithapuram.

పిటీషనర్ దాఖలు చేసిన పై పిటీషన్ I.A. 825/2019 in A.S. 25/2017లోRespondent No. 3 Garaga Gangarao గారు మరణించిన కారణంగా వారి వారసులు Respondents No. 7 to 9 చేర్చమని దాఖలు చేయు పిటీషన్ I.A. 825/2019లో మీరు అనగా Respondents No. 4 to 6, కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసు పంపించిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టువారు ఆజ్ఞ ప్రకారం ఈ ప్రకటన ద్వారా **ది. 14-06-2023న ఉదయం గం. 10-30 ని॥లకు** కోర్టువారి యెదుట స్వయంగా కానీ లేదా మీ వకీలు గారి ద్వారా కానీ హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షములో శ్రీ కోర్టువారు తీర్మానము చేయదురు అని తెలియజేయడమైనది.

పులవర్తి శ్రీరామచంద్రమూర్తి, B.Com., B.L.
అడ్వకేట్
కాకినాడ.
కాకినాడ.
ది.09-04-2023
ఫోన్ : 0884-237498

దస్తావేజులు పోయినవి

తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ మండలం, కాతేరు గ్రామమునకు చెందిన లేటు గేదెల శివరామకృష్ణ, తండ్రి: లేటు గేదెల లక్ష్మణరావు, తల్లి: గేదెల సత్యవతి, భార్య: గేదెల ప్రసన్న కుమారి గార్లకు చెందిన **ఒరిజినల్ దస్తావేజు నెం.3198/2018, తేదీ 30-06-2018** తేదీన పిడింగొయ్యి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు మరియు సంబంధించిన లింకు దస్తావేజులు రాజానగరం నుండి ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసునకు తెలియజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

GEDELA SATYAVATHI
C/o. Gedela Lakshmana Rao,
#122-1-591, Katheru, Near Fourth Bridge,
Rajamahendravaram (Rural),
East Godavari Dist., A.P.
Cell: 93929 75809

మహారాజశ్రీ 10వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC ST కోర్టు, రాజమహేంద్రవరం

M.V.O.P.No. 555/2019

Between:
Manchineella Veera Venkata Satyanarayana, S/o. Adinarayana, Hindu, age 26 Years, R/o. D.N. 1-96, Surampale, Gandepalli Mandal, E.G.District, P.J.C.J., 533437.
...Petitioner
AND
Challa Appa Rao and Others
...Respondents

R-2) B.Veera Venkata Prasad, S/o. Surya Rao, Hindu, age 50 Years, Owner of Tractor cum Trailer bearing No. AP 05 T2520 and AP 05 TU 5653, R/. D.No. 16-4-10, Peddapuram Post & Mandal, E.G.District, P.J.C.J.

పై నెంబరు పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున ది.20-04-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.వి.రమణారావు
రాజమండ్రి, బి.మైథిలి, అడ్వకేట్స్,
08-04-2023. రాజమండ్రి.